संस्कृत स्वबोधिनी

प्रथमो भागः

సంస్కృత స్వబోధిని

ప్రథమ భాగము

గ్రంథకర్త

డా. ముప్పూడి జయసీతారామ శాస్త్రి

సంస్కృత భాషా ప్రచారసమితి

నాంపల్లి స్టేషనరోడ్, హైదరాబాదు - 500 001

సంస్కృత భారతీ గ్రంథమాలా : పంచవింశతితమం పుష్పమ్

संस्कृत स्वबोधिनी

प्रथमो भागः

సంస్కృత స్వబోధినీ

ప్రథమ భాగము

గ్రంథకర్తా

డా. ముళ్ళపూడి జయసీతారామ శాస్త్రి

"THIS BOOK IS PUBLISHED WITH THE FINANCIAL ASSISTANCE OF TIRUMALA TIRUPATI DEVASTHANAMS UNDER THEIR SCHEME AID TO PUBLISH RELIGIOUS BOOKS"

సంస్కృత భాషా ప్రచారసమితి

నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాదు - 500 001

సహృదయులు. చాలాకాలంనుండి అధ్యాపకులుగా, ప్రాచ్య కళాశాలలో ఉపన్యాసకులుగా ఉండడంచేత ఈ భాషను ఎలా అందిస్తే అందరికీ అనుకూలంగా ఉంటుందని తెలియజాలిన అనుభవవంతులు. వారికి సమితి పక్షాన కృతజ్ఞతలు తెలుపుచున్నాము.

ఈ గ్రంథాన్ని ప్రచురించడానికి తిరుపతి తిరుమల దేవస్థాన పాలకులు ఆర్థిక సహాయం అందజేసినారు. వారికి ధన్యవాదములు, వారికి శక్తినిచ్చిన సకల శక్తి పుంజము శ్రీ వేంకటేశ్వరస్వాముల వారికి సాష్టాంగ ప్రణామములు.

సంస్కృతాంధ్రములు, దేవనాగరీ - తెలుగులిపులు కలిసిన ఇలాంటి పుస్తకాలను అన్ని ప్రెస్సులవారు ముద్రించజాలరనే విషయం సర్వ విదితం. అలాంటి కష్టతర కార్యాన్ని సులభంగా నిర్వహించిన ఆర్. కె. ప్రింటర్స్ వారికి కృతజ్ఞతలు.

సంస్కృతాభిమానులైన తెలుగువారు ఏతద్గ్రంథ సాదర పరిగ్రహంద్వారా మా ద్వితీయభాగ ముద్రాపణోత్సవాన్ని ఇనుమడింపజేయగలరని విశ్వసిస్తున్నాము.

పుల్లెల శ్రీరామచంద్రుడు

హైదరాబాద్ — కులపతి

21-1-1998. — సంస్కృత భాషా ప్రచార సమితి

విషయసూచికా

1.	మొదటి పాఠము (వర్ణమాల)	1
2.	రెండవ పాఠము	7
3	మూడవ పాఠము	12
4.	నాల్గవ పాఠము	19
5.	ఐదవ పాఠము	22
6.	ఆరవ పాఠము	27
7.	ఏడవ పాఠము	31
8.	ఎనిమిదవ పాఠము	39
9.	తొమ్మిదవ పాఠము	43
10.	పదవ పాఠము	50
11	పదునొకండవ పాఠము	53
12.	పంౘ్రెండవ పాఠము	57
13.	పదమూడవ పాఠము	62
14.	పదునాల్గవ పాఠము	69
15.	పదునైదవ పాఠము	74
16	పదునారవ పాఠము	79
17.	పదునేడవ పాఠము	84
18.	పదునెనిమిదవ పాఠము	89
19	పంతొమ్మిదవ పాఠము	96
20.	ఇరువదవ పాఠము	99
21	ఇరువది యొకటవ పాఠము	106
22.	ఇరువది రెండవ పాఠము	112

23. ఇరువది మూడవ పాఠము 117
24. ఇరువది నాల్గవ పాఠము 123
25. ఇరువది ఐదవ పాఠము 127
26. ఇరువది యారవ పాఠము 135
27. ఇరువది ఏడవ పాఠము 140
28. ఇరువది ఎనిమిదవ పాఠము 145
29. ఇరువది తొమ్మిదవ పాఠము 151
30. ముప్పదవ పాఠము 158
31. ముప్పది ఒకటవ పాఠము 165
32. ముప్పది రెండవ పాఠము 173
33. ముప్పది మూడవ పాఠము 178
34. ముప్పది నాల్గవ పాఠము 185
35. ముప్పది అయిదవ పాఠము 194
36. ముప్పది యారవ పాఠము 200
37. ముప్పది ఏడవ పాఠము 207
38. ముప్పది ఎనిమిదవ పాఠము 216
39. ముప్పది తొమ్మిదవ పాఠము 222
40. నలుబదియవ పాఠము 234

సంస్కృత స్వబోధిని

మొదటిపాఠము (వర్ణమాల)

మనిషి పీల్చెడి గాలియే అతని అభిప్రాయ వ్యక్తీకరణకు అనుకూలమైన భాషగా మారును. గాలి బయటకు వెడలినపుడు ముఖమునందలి ఆయా భాగములను తాకుటచే పలువిధములైన అక్షరములుగా స్ఫురించును.

మనమొక భావమును తలపోసి, ఆ భావమును బయటకు వ్యక్తీకరించుటకు పదములను ఆలోచించు దశలోనే లోపల ఉన్న గాలిని ఎట్లు ప్రయోగించవలెను అనే ప్రయత్నం జరుగుతుంది. ఈ ప్రయత్నములు, ముఖయంత్రమున కంఠము, తాలువు (దవడల లోపలి భాగము) పెదవులు మొదలగు భాగములు, అక్షరములు వేరు వేరుగా పలుకుటకు కారణములైనవి.

సంస్కృతమునందలి అక్షరములను, వాటికి తెలుగు వర్ణాలతో గల కొద్దిపాటి భేదములను తెలుసుకొందాము.

సంస్కృతభాషలో గల అక్షరాలను ముందు తెలుసుకొనవలెను. వీటిని దేవనాగరి లిపిలో వ్రాయుదురు.

అచ్చులు

अ	आ	इ	ई	उ	ऊ	ऋ	ॠ	ऌ	ॡ
అ	ఆ	ఇ	ఈ	ఉ	ఊ	ఋ	ౠ	ఌ	ౡ

ए ऐ ओ औ अं अः

ఏ ఐ ఓ ఔ అం అః = 16

సూచన : [ఇందు ౡ అను దీర్ఘాక్షరము సాధారణముగా సంస్కృతమున కన్పించదు]

హల్లులు

क ख ग घ ङ

క ఖ గ ఘ ఙ - క వర్గ

च छ ज झ ञ

చ ఛ జ ఝ ఞ - చ వర్గ

ट ठ ड ढ ण

ట ఠ డ ఢ ణ - ట వర్గ

त थ द ध न

త థ ద ధ న - త వర్గ

प फ ब भ म

ప ఫ బ భ మ - ప వర్గ

य र ल व

య ర ల వ - అంతస్థలు

श ष स ह

శ ష స హ - ఊష్మములు

ళ

क्ष 34 + 16 = 50

సూచన : తెలుగు భాషలో కన్పించు ఎ, ఒ అనే రెండు అక్షరాలు సంస్కృతములో లేవు. అట్లే అరసున్న (ఁ) శకటరేఫ [ఱ] కూడా సంస్కృతమున లేవు

ఇందు తొలి 16 వర్ణాలకు అచ్చులు ఆ లేదా స్వరములు అని మిగిలినవానికి హల్లులు లేదా వ్యంజనములు అని పేర్లు. సున్న, విసర్గలు (ం, ః) మిగిలిన అచ్చులవంటివి కాకపోయినా వాటిని అచ్చులుగానే పరిగణిస్తారు.

अ, इ, उ, ऋ, ऌ, అనేవి హ్రస్వములు आ, ई, ऊ, ॠ, ॡ, ए, ऐ, ओ, औ అనేవి దీర్ఘాలు. అయా అక్షరాలను ఉచ్చరించే సమయంలో తేడాని బట్టి వాటికి హ్రస్వదీర్ఘములనే పేర్లు వస్తాయి.

హల్లులలో వర్గల చివరి అక్షరాలైన ङ, ञ, ण, न, म లను అనునాసికలంటారు. అనగా వాటి ఉచ్చారణలో వాటి అసలు స్థానములతో పాటు నాసిక (ముక్కు) సహాయము ఉంటుంది.

ఉచ్చారణ స్థానములలో గాలి కదలికలను బట్టి మనము లోపల తలపోసిన వర్ణాలు వేరువేరుగా ఉచ్చరింపబడుచున్నాయి.

ఒకే స్థానము నుండి పలుకబడు అచ్చులు 'సవర్ణములు' అట్లే ఒకే స్థానమునుండి పలుకబడు హల్లులు "సవర్ణములు" ఔతాయి.

1) अ, आ - కంఠ్యములు

2) इ, ई - తాలవ్యములు

3) उ, ऊ - ఓష్ఠ్యములు

4) ऋ, ॠ - మూర్ధన్యములు

5) ऌ, ॡ - దంత్యములు

6) ए, ऐ - కంఠతాలవ్యములు

7) ओ, औ - కంఠోష్ఠ్యములు

1) क, ख, ग, घ, ङ, ह - కంఠ్యములు

2) च, छ, ज, झ, ञ, य, श - తాలవ్యములు

3) ट, ठ, ड, ढ, ण, र, ष - మూర్ధన్యములు

4) त, थ, द, ध, न, ल, स - దంత్యములు

5) प, फ, ब, भ, म - ఓష్ఠ్యములు

6) य, र, ल, व - అంతస్థములు

व - దంతోష్ఠ్యము

7) श, ष, स, ह - ఊష్మములు

8) క నుండి మ వరకు గల అక్షరములు - స్పర్శలు

కేవలము హల్లులను వ్రాయవలసినపుడు తెలుగులో క్, త్, - అని వ్రాసినట్లే సంస్కృతములో क्, त्, प्, ञ्, అను రీతిగా వ్రాయవలెను.

సంయుక్తాక్షరములు

హల్లు, హల్లు కలిసినపుడు సంయుక్తాక్షరమేర్పడును [అ హల్లుల మధ్య అచ్చులు ఉండకూడదని అర్థము]

क् + य = क्य (క్య) द् + ग = द्ग (ద్గ)

क् + ष = क्ष (క్ష) द् + ध = द्ध (ద్ధ)

ङ् + ख = ङ्ख (ఙ్ఖ)
+ ग = ङ्ग (ఙ్గ)
+ घ = ङ्घ (ఙ్ఘ)
+ त = [illegible] (ట్ట)
+ [illegible] = [illegible] (ఠ్య)
+ ञ = ज्ञ (జ్ఞ)
+ व = [illegible] (ట్వ)
+ ढ = ड्ढ (డ్ఢ)
+ र = ड्र (డ్ర)
+ ग = [illegible] (డ్గ)
+ ञ = [illegible] (జ్ఞ)
+ म = [illegible] (మ్మ)
+ [illegible] = [illegible] (ష్మ)
+ न = [illegible] (స్న)

द् + ऋ = दृ (దృ)
द + म = द्म (ద్మ)
द् + य = द्य (ద్య)
प् + त = प्त (ప్త)
प + र = प्र (ప్ర)
श् + [illegible] = [illegible] (శ్చ)
र् + क = र्क (ర్క)
ल् + प = ल्प (ల్ప)
ल् + ल = ल्ल (ల్ల)
ष् + य = ष्य (య్య)
न् + न = न्न (న్న)

[illegible]డు అక్షరములతో కలిసిన సంయుక్తాక్షరములు

+ ष् + ण = [illegible] (క్ష్ణ)
+ ष् + म = [illegible] (క్ష్మ)
+ ग् + व: = [illegible] (గ్వ్యః)
+ म् + य = [illegible] (త్మ్య)
+ र् + य = [illegible] (ర్త్య)
+ ध् + [illegible] = [illegible] (ద్ధ్యః)
+ त् + र = [illegible] (స్త్రం)
+ द् + [illegible] = [illegible] (ద్ధ్వ)

र् + ध् + व = र्ध्व (ర్ధ్వ)
न् + त् + य = न्त्य (న్త్య)
न् + द् + य = न्द्य (న్ద్య)
ध् + व् + य = ध्व्य (ధ్వ్య)
द + र् + य = द्र्य (ద్ర్య)

क्ष [క్ష], ज्ञ [జ్ఞ], श्र [శ్ర], అనునవి ప్రత్యేకంగా గుర్తుంచుకోదగిన సంయుక్తములు.

గుణితము

హల్లులతో [illegible] యా అచ్చులు కలియుచుండును. దానిని మనం గుణితము [illegible] అంటాము. పైన పేర్కొన్న క, ग, [illegible] ఘ మొ॥ హల్లులు అకారముతో కూడి యున్నవి. వాటిపై అ, ఇ, [illegible] ... మొ॥ అచ్చులు కలియునపుడు ఆ అచ్చులకు వేరు వేరు గుర్తులను హల్లులపై కలిపి గుణి షును నేర్చుకొనవలెను.

क् + आ (ा) = का　　क् + ॠ (ॄ) = कॄ
क् + इ (ि) = [illegible]　　क + ए (े) = के
क् + ई (ी) = की　　क् + ऐ (ै) = कै
क् + उ (ु) = कु　　क् + ओ (ो) = को
क् + ऊ (ू) = कू　　क् + औ (ौ) = कौ
क् + ऋ (ृ) = कृ　　क् + अं (ं) = कं
क् + अः (ः) = कः

ఇందు బ్రాకెట్లలో ఇచ్చినవి గుణితంలో అచ్చులకు చిహ్నాలు. [illegible] గుర్తులు కలుపుకొంటూ అన్ని హల్లులకు గుణితాలను నేర్చుకోవచ్చు.

ग गा गि गी गु गू गृ गॄ गे गै गो गौ गं गः ।

ॠ (ౠ) ॡ (ౡ) [redacted] అక్షరములు జాగరూకతతో నేర్వవలెను.

రెండవ పాఠము

సంస్కృతములో గల పదములను 1) సుబన్తములు (విభక్తి ప్రత్యయాలతో కూడుకొన్నవి.) 2) తిఙన్తములు (సమాపక క్రియా ప్రత్యయములతో కూడుకొన్నవి) [redacted] రెండు విధములుగా వ్యాకర్తలు విభాగించిరి.

విభక్తి ప్రత్యయములు కన్పింపని च, तु, अपि మొదలగు వానిని అవ్యయములందురు. ఇట్లు 1) సుబంత శబ్దములు 2) సమాపక క్రియలు 3) అవ్యయములు (వీటికి లింగము, విభక్తి, వచనములు ఉండవు) అను మువ్విధములుగా పదములను పేర్కొనవచ్చును.

[redacted] శబ్దములు పుంలింగములు, స్త్రీలింగములు, నపుంసకలింగములు అను లింగ భేదాన్ని కలిగి ఉంటాయి. ఆంగ్లములో, తెలుగులో [redacted] భేదములు అర్థాన్ని బట్టి ఉంటాయి. సంస్కృతంలో మాత్రము నిఘంటువులను, వ్యాకరణమును చూసి ఏ శబ్దం, ఏ లింగమో తెలుసుకొనవలెను.

శబ్దము ఏ అంతమో కనుగొనుట—

ముందుగా ఒక శబ్దము ఏ అక్షరముతో అంతమవుతున్నదో (ముగుస్తున్నదో) కనుగొనాలి

बाल (ब् + आ + ल् + अ)
तनय (त् अ न् अ य् अ)

[illegible] (क् ष् म् ष् मे) ఈ పదాల్లో చూపిన అక్షరాల వరుసను బట్టి వీటి చివరి-అక్షరము 'అ' కనుకనే [illegible] అకారాంతములు అట్లే —

गिरि (ग् इ र् इ) ఇకారాంతము
गुरु (ग् उ र् उ) ఉకారాంతము
मरुत् (म् अ र् उ त्) తకారాంతము

అని గ్రహించవలెను.

[illegible] విధంగా శబ్దం ఏ అంతమో తెలిస్తే చాలా సౌలభ్యం ఉంది. 'బాల' శబ్దానికి చెప్పిన విధంగా మిగిలిన అకారాంతాలకు అన్నింటికి రూపాలు మీరే తెలుసుకోగలరు. అట్లే [illegible] వర్ణాలు చివరగల శబ్దాలకు కూడా మాదిరి శబ్దాన్ని ఒకదాన్ని చూపితే ఆ తీరులో ఎన్నో శబ్దరూపాలను గ్రహించగలరు.

అకారాన్తములైన పుంలింగములు

ఏకవచనములో (ప్ర. వి.)	బహువచనములో (ప్ర. వి.)
[illegible] = బాలుడు	[illegible] = బాలురు
रामः = రాముడు	रामाः = రాములు
तनयः = కుమారుడు	तनयाः = కుమారులు
शिष्यः = శిష్యుడు	शिष्याः = శిష్యులు

ఇవి పురుషులను చెప్పుచూ పుంలింగములైన శబ్దములు

పురుషులను బోధింపకున్నను పుంలింగములైన శబ్దములు —

ఏకవచనము	బహువచనము
वृक्ष = వృక్షము	वृक्षा: = వృక్షములు
मयूर: = నెమలి	मयूरा: = నెమళ్ళు
धर्म: = ధర్మము	धर्मा: = ధర్మములు

విశేషణములుగా వాడబడే శబ్దాలు

स्थूल: = లావైన, పెద్దదైన	स्थूला: = లావైనవి
श्वेत: = తెల్లనైన	श्वेता: = తెల్లనైనవి

ఏదిని పుంలింగములై [illegible] విశేష్యంలతో కలిపి వాడుకోవచ్చు.

स्थूल: वृक्ष: = లావైనచెట్టు

श्वेत: [illegible] = తెల్లని పిల్లవాడు మొ॥వి.

ద్వివచనాలు

ఇంతవరకు ఏకవచన బహువచనాలతో అకారాంత పుంలింగ శబ్దాలు మాదిరికి కొన్ని చూపబడినాయి. సంస్కృతములో ఇద్దరు వ్యక్తులనుగాని, రెండు వస్తువులనుగాని బోధించుటకు ద్వివచన మనునది ప్రత్యేకంగా ఉన్నది

बालौ = ఇద్దరు బాలురు

तनयौ = ఇద్దరు కుమారులు

वृक्षौ = రెండు వృక్షములు మొ॥వి.

ఆకారాంత నపుంసక శబ్దములు —

[illegible] धन మొదలగు శబ్దములు ఆకారాంత నపుంసకములు. నపుంసకలింగములలో ప్రథమా ద్వితీయా విభక్తులుమాత్రం పుంలింగముల కంటె భిన్నంగా ఉంటాయి. తృతీయా విభక్తినుండి సాధారణముగా పులింగముల వలెనే ఉంటాయి.

అన్ని నపుంసకలింగములలో ప్రథమా ద్వితీయా విభక్తులెపుడూ ఒకేవిధంగా ఉంటాయి.

वनम् — वनानि (అరణ్యము/ను, అరణ్యములు/లను)
धनम् — धनानि (ధనము/ను, ధనములు/లను)
धने, वने అనే రీతిలో వీటి ద్వివచనములుండును.

పదకోశము

పుంలింగపదములు (पुं)	నపుంసకలింగపదములు (नपुं)
तातः / जनकः = తండ్రి	फलम् = పండు
सूर्यः = సూర్యుడు	अरण्यम् = అడవి
देवः = దేవుడు	उद्यानम् = తోట
कुमारः / पुत्रः / सुतः = కుమారుడు	सुखम् = సుఖము
	दुःखम् = దుఃఖము
	कष्टम् = కష్టము
सूक्ष्म = సూక్ష్మము(చిన్న)	नगरम् = నగరము
कृष्णः = నలుపు	वस्त्रम् = వస్త్రము
	नेत्रम् = కన్ను

रक्त: = ఎర్రని

अग्रज: = అన్న

अनुज: = తమ్ముడు

అభ్యాసము - 1

జతపరుపుడు—

रक्तम् — अग्रज:

स्थूल: -- काष्टम्

मधुर: — वचनम्

सूक्ष्मम् — गन्ध:

कृष्णानि — नेत्रे

रक्ते — फलानि

అభ్యాసము - 2

సంస్కృతరూపాల నివ్వండి—

1. నగరములు 3. తమ్ముళ్ళు 5. సుఖాలు

2. ఇద్దరు కుమారులు 4. చంద్రుడు 6. వస్త్రములు

7. ఇద్దరు లావైన వాళ్ళు 8. రెండుకోటలు

—:o:—

మూడవ పాఠము

ఈ పాఠములో ధాతువులను గూర్చి తెలుసుకొనండి. మనము చేయు పనులను గూర్చి తెల్పే పదాలను క్రియాపదాలు అంటారు. [illegible] మూలరూపములకే ధాతువులు అని పేరు. ధాతువుపై చేరు ప్రత్యయాలు వర్తమానకాలాన్ని జరుగుచున్న పని ం చెప్పుట), భూతకాలాన్ని (అప్పటికి అయిపోయిన పనిని గూర్చి చెప్పుట), భవిష్యత్కాలాన్ని (ముందు జరుగబోవు పనిని గూర్చి చెప్పుట) బోధించును. ప్రస్తుతం కొన్ని సంస్కృత ధాతువులకు వర్తమాన కాలంలో ఉండే రూపాలను, ఆ పదాలు తయారగుటకు ధాతువులపై చేరు ప్రత్యయాలను తెల్సుకొనండి.

వర్తమాన కాలమును బోధించుటకు 'లట్' వచ్చును దానికి ఆయా పురుష వచనములందు ఈ క్రింది ప్రత్యయములు వచ్చును.

	ए	द्वि	ब		
	ति	[illegible]	अन्ति	—	ప్రథమపురుష
	सि	[illegible]	[illegible]	—	మధ్యమపురుష
(आ)	मि	(आ)वः	(आ) [illegible]	—	ఉత్తమపురుష

ఈ ప్రత్యయాలు ధాతువులకు చేరగా ఏర్పడిన క్రియాపదాలు [illegible] ఉంటాయి.

ఉదా :—

'वस्' అను ధాతువునకు నివసించుట అని అర్థం.

ए	द्वि	ब
वसति (నివసిస్తున్నాడు)	[illegible] (ఇద్దరు) (నివసించుచున్నారు) —	वसन्ति - ప్రథమపురుష (నివసించుచున్నారు)

वससि (నివసించు చున్నావు)	वसथः (మీరిద్దరు నివసించుచున్నారు)	वसथ (మీరు నివసించుచున్నారు)	మధ్యపురుష
वसामि (నివసించు చున్నాను)	वसावः (మేమిద్దరము నివసించుచున్నాము)	वसामः (మేము నివసించుచున్నాము)	

క్రియాపదములను ప్రయోగించేందుకు 'అస్మద్' 'యుష్మద్' శబ్దాల ప్రథమా విభక్తి రూపాలను తెల్సుకోవాలి.

अस्मद् (నా)	युष्मद् (నీ)
अहम् = నేను	त्वम् = నీవు
आवाम् = మేమిద్దరం	युवाम् = మీరిద్దరు
वयम् = మేము	यूयम् — మీరు

ఈ రూపాలలో अहम्, आवाम्, वयम् అనే సర్వనామ పదాలకు సరిపోయే క్రియలను 'ఉత్తమపురుష క్రియలు' అంటారు.

ఉదా :—

अहं वसामि = నేను నివసించుచున్నాను.
आवां वसावः = మేమిదరం నివసించుచున్నాము.
वयं वसामः = మేము నివసించుచున్నాము.

అట్లే त्वम्, युवाम्, यूयम् అను సర్వనామ పదాలకు సరిపోవు క్రియాపదాలు మధ్యమపురుష క్రియలనబడును.

ఉదా :—

त्वं वससि = నీవు నివసించుచున్నావు.
युवां वसथः = మీరిద్దరు నివసించుచున్నారు.

పైన పేర్కొన్న అస్మత్, యుష్మత్ శబ్ద రూపములు కాక మిగిలిన ఏ శబ్దములతో నైనను ప్రథమపురుష క్రియలు వాడవలెను.

जनकः वसति = తండ్రి నివసించుచున్నాడు.

बालौ वसतः = ఇద్దరు బాలురు నివసించుచున్నారు.

तनयाः वसन्ति = కుమారులు నివసించుచున్నారు.

ఇప్పుడు 'వస' ధాతువు మాదిరి మరికొన్ని ధాతువులను పరిచయం చేసుకుందాము.

ధాతువు	అర్థము	ప్రారంభరూపము
खाद्	తినుట	खादति = తినుచున్నాడు/ది
वस्	ఉండుట	वसति = ఉన్నాడు/ది.
रक्ष्	రక్షించుట	रक्षति = రక్షించుచున్నాడు/ది.
दृश्	చూచుట	पश्यति = చూచుచున్నాడు/ది.
स्था	ఉండు, నిలచుట	तिष्ठति = నిలచినాడు/ది.
गम्	వెళ్ళుట	गच्छति = వెళ్ళుచున్నాడు/ది
भ्रम्	చలించుట, కదలుట, భ్రాంతిపడుట	भ्रमति = కదలుచున్నాడు/ది.
पा	త్రాగుట	पिबति = త్రాగుచున్నాడు/ది.
पठ्	చదువుట	पठति = చదువుచున్నాడు/ది

ఈ ప్రారంభరూపమును ఆధారముగా తీసికొని మిగిలిన పురుషలలో, వచనములలో రూపములను చూచుకొనగలరు.

వాక్యనిర్మాణము — పూర్వపాఠములో వచ్చిన శబ్దరూపములను తయారైన పైదాతువులనుండి క్రియాపదములతో జోడించినచో ఎన్నో వాక్యములు తయారగును.

ఉదా : —

जनकः रक्षति = తండ్రి రక్షించుచున్నాడు.
तनयः गच्छति = కుమారుడు వెళ్ళుచున్నాడు.
रामः पश्यति = రాముడు చూచుచున్నాడు.
धर्मः रक्षति = ధర్మము రక్షించుచున్నది.
[illegible] धावति = బాలుడు కదులుచున్నాడు.
अग्रजाः तिष्ठन्ति = అన్నలు ఉన్నారు.
[illegible] [illegible] = మేము చదువుచున్నాము.
अहं भवामि = నేను ఉంటున్నాను.
त्वं खादसि = నీవు తినుచున్నావు.
यूयं भ्रमथ = మీరు తిరుగుచున్నారు.

కొన్ని అవ్యయముల పరిచయము

उपरि = పైన	अधः = క్రింద
सद्यः = వెంటనే	अद्य = నేడు
सम्यक् = బాగుగ	तूष्णीम् = ఊరక

వాక్య నిర్మాణము :—

अद्य अग्रजः गच्छति = నేడు అన్న వెళ్ళుచున్నాడు.
पुत्रः अधः तिष्ठति = కుమారుడు క్రింద ఉన్నాడు.

సూచన :—

పదము చివరనున్న మకారపు పొల్లు (म्) హల్లులు పరమైనచో సున్న (ం) [illegible] మారును. అచ్చులు పరమైనపుడు, వాక్యము చివరనున్నప్పుడు సున్న వ్రాయరాదు.

ఉదా :—

1) अहं वसामि – ఇచ్చట పొల్లు పరమైనది కనుక సున్న వ్రాసినాము.

अहम् वसामि – అని సంధిలేకుండ వ్రాసినను దోషముగాదు.

2) [illegible] + अत्र = अहमत्र – మకారమును ప్రక్కనున్న అచ్చుతో కలిపి వ్రాసితిమి ఇట్టి చోట अहं_अत्र అని వ్రాయరాదు

3) गच्छसि त्वम् । – ఇచట మకారము వ్రాయుటయే న్యాయమైనది. సున్న వ్రాయరాదు – వాక్యము చివర కనుక.

जनकः तूष्णीं वसति = తండ్రి ఊరక నివసించుచున్నాడు.

अनुजः सम्यक् पश्यति = తమ్ముడు బాగుగా చూచుచున్నాడు.

आवां सम्यक् रक्षावः = మేమిద్దరము బాగుగ రక్షించుచున్నాము.

यूयं तूष्णीं तिष्ठथ = మీరు ఊరక ఉండండి.

देवाः सद्यः रक्षन्ति = దేవులు వెంటనే రక్షించుచున్నారు.

అభ్యాసము – 1

[illegible] క్రింది వాక్యములను తెలుగులోనికి అనువదింపుడు.

1. त्वं गच्छसि ।
2. अहं पचामि ।
3. त्वं खादसि ।
4. [illegible] पश्यन्ति ।
5. वयं पिबामः ।
[illegible] अग्रजाः पठन्ति ।
7. युवां गच्छथः ।
8. देवाः रक्षन्ति ।

అభ్యాసము – [illegible]

[illegible] క్రింది వాక్యములను సంస్కృతములోనికి మార్చుడు

[illegible]. మీరు వెళ్ళుచున్నారు.
[illegible]. మీరిద్దరు తినుచున్నారు.
3. నేను త్రాగుచున్నాను.
4. పిల్లలు వెళ్ళుచున్నారు.
5. మేము తిన్నాము.
6. కుమారుడు చూచుచున్నాడు.
7. సూర్యుడు రక్షించుచున్నాడు.
8. కళ్ళు చూచుచున్నవి.

అభ్యాసము – 3

రిక్తస్థానములను పూరింపుడు—

1)	— गच्छामि ।	1)	बालाः — (पच्)
2)	— पिबथ ।	2)	[illegible] — (पठ्)
3)	— खादामः ।	3)	देवः — (रक्ष्)
4)	— तिष्ठति ।	4)	त्वं सम्यक् — (वद्)
5)	— वदसि ।	5)	[illegible] — (दृश्)

అభ్యాసము – [illegible]

ఈ క్రింది వాక్యాంలో దోషములను సరిదిద్దండి-

ఉదా :—

त्वं वसति - [illegible] వాక్యం తప్పు నీవు నివసిస్తున్నారు అని దీని అర్థం. కావున 'నీవు' అనే కర్తకు సరిపోవు క్రియాపదము 'वससि' వాడవలెను.

పై ఉదాహరణ ఆధారంగా మరికొన్ని వాక్యములను సరిదిద్దండి —

1) त्वं पठामि ।	4) [illegible] पठाव: ।
2) राम: गच्छामि ।	5) यूयं पिबन्ति ।
3) बाल: गच्छन्ति ।	6) अहं खादसि ।

అభ్యాసము – 5

[illegible] క్రింది పదములను జతపరచుము —

वृक्ष:	खादति
सिंह:	पठसि
त्वम्	पतति
बाली	आगच्छति
यूयं:	गच्छत:

:0:-

నాల్గవ పాఠం

ఈ పాఠంలో క్రొత్త ధాతువులను పరిచయం చేసుకుందాము. వీటిని 'ఆత్మనేపదులు' అంటారు. ధాతువులపై వేరే ప్రత్యయాలతో భేదమువలన వీటిని 'ఆత్మనేపదులు' అంటారు.

ఉదా :- मुद - हर्षे (సంతోషించుట)

ఆత్మనేపద ప్రత్యయములు

వర్తమానకాలము

ఏ. వ	ద్వి. వ.	బహు. వ.
ते	इते	[redacted] - ప్రథమ పురుష
से	इथे	ध्वे · మధ్యమ పురుష
ए	[redacted]	महे - ఉత్తమ పురుష

मुद - हर्षे ధాతురూపములు

मोदते	मोदेते	मोदन्ते
मोदसे	मोदेथे	मोदध्वे
मोदे	मोदावहे	मोदामहे

[redacted] విధముగా మరికొన్ని ధాతువుల రూపములను గ్రహించండి.

ధాతువు	తెలుగు అర్థము	ప్రారంభరూపము
दक्ष्	దరించుట	दक्षते - దరిస్తున్నాడు/ది.
वन्द्	నమస్కరించుట	वन्दते - నమస్కరిస్తున్నాడు/ది
वेप्	కదలుట/వణకుట	वेपते - కదలుచున్నాడు/ది.
भाष्	మాట్లాడుట	भाषते - మాట్లాడుచున్నాడు.ది.

वृत्	ఉండుట	वर्तते - ఉంటున్నాడు/ది.
वृध्	పెంపొందుట	वर्धते - పెంపొందుచున్నాడు/ది.
द्युत्	ప్రకాశించుట	द्योतते - ప్రకాశించుచున్నాడు/ది.
त्वर्	తొందరపడుట	[illegible] - తొందరపడుచున్నాడు/ది.
सह्	ఓర్పుకొనుట	सहते ఓర్పుకొనుచున్నాడు/ది.

పదకోశము —

अध्यापकः	(पुं)	గురువు	पत्तनम्	(नपुं)	పట్టణము
आतपः	(पुं)	ఎండ	पुरम	(न)	పురము
आचार्यः	(पुं)	గురువు	पृष्ठम्	(न)	వీపు/వెనుక భాగము
असत्यम्	(न)	అబద్ధము	बकः	(पुं)	కొంగ
आर्यः	(पुं)	పూజ్యుడు	बिडाल	(पुं)	పిల్లి
उदरम्	(नपुं)	పొట్ట	मर्कटः	(पुं)	కోతి
[illegible]	(पुं)	దాప	मस्तकम्	(नपुं)	తల
कर्णः	(पुं)	చెవి, కర్ణుడు	मूषिकः	(पुं)	ఎలుక
काकः	(पुं)	కాకి	वानर	(पुं)	కోతి
ग्रीष्मः	(पुं)	వేసవి	विहगः	(पुं)	పక్షి
घृतम्	(नपुं)	నేయి	शुनकः	(पुं)	కుక్క
छात्रः	(पुं)	విద్యార్థి/శిష్యుడు	सत्यम्	(नपुं)	నిజము
[illegible]	(नपुं)	మజ్జిగ	सिंहः	(पुं)	సింహము
तैलम्	(नपुं)	నూనె	हृदयम्	(नपुं)	హృదయము

వాక్య నిర్మాణము —

मस्तकं कम्पते = తల వణకుచున్నది.

छात्राः वन्दन्ते = శిష్యులు నమస్కరించుచున్నారు.

उपाध्यायः मोदते = ఉపాధ్యాయుడు సంతోషించుచున్నాడు.

अहं त्वरे = నేను త్వరపడుచున్నాను.

काकाः उपरि वर्तन्ते = కాకులు పైన ఉన్నవి.

यूयं वर्तध्वे = మీరు ఉంటున్నారు/ఉన్నారు.

त्वं सहसे = నీవు ఓర్పుకొనుచున్నావు.

आतपः वर्धते = ఎండ పెరుగుచున్నది.

आचार्याः भाषन्ते గురువులు మాట్లాడుచున్నారు.

पत्तनं शोभते = పట్టణము ప్రకాశించుచున్నది.

అభ్యాసము - 1

ఈ క్రింది వాక్యములను సంస్కృతములోనికి మార్చండి.

1. నీవు సంతోషించుము.
2. కోతులు తొందరపడుచున్నవి.
3. హృదయము వణకుచున్నది.
4. మీరందరు ప్రకాశిస్తున్నారు.
5. సింహములు (రెండును) త్వరపడుచున్నవి.
6. అన్నలిద్దరు సంభాషించుచున్నారు.
7. పిల్లులు వెక్కుచున్నవి.
8. పిల్లి నేతిని త్రాగుచున్నది.
9. మీరు ధరిస్తున్నారు.
10. ఆచార్యులు రక్షిస్తున్నారు.

అధ్యాయము - 2

సూచించిన ధాతురూపాలతో క్రింది వాక్యములు పూరించండి.

1. विहगः उपरि — (गम्)
2. तनयाः अत्र — (स्वर्)
3. [redacted] — (पा)
4. वयं तूष्णीं — (स्था)
5. मर्कटः उपरि — (वृत्)
6. यूयं — (भ्रम्)
7. [redacted] — (दृश्)

—: o :—

ఐదవ పాఠము

ఈ పాఠములో అకారాంతశబ్దములు ఇతరవిభక్తులలో ఏ విధంగా ఉంటాయో తెలుసుకొనండి. అందు పుంలింగమునకు ఒక ఉదాహరణ :—

एकवचनम्	बहुवचनम्	తెలుగు విభక్తులు
बालम् = బాలుని	बालान्=బాలురను	ని,ను,ల,గూర్చి, గురించి
बालेन=బాలునిచేత	बालैः=బాలురచేత	చేత, తోడ
बालाय=బాలునికొఱకు	बालेभ्यः=బాలురకొఱకు	కొఱకు, కై [కోసం]

बालात्=బాలునివలన	बालेभ्यः=బాలురవలన	వలన, కంటె, కన్న, వట్టి
बालस्य=బాలునికి	बालानाम्=బాలుర కు	కి,కు, యొక్క, లోపల
बाले=బాలునియందు	बालेषु=బాలురయందు	అందు, న, [లోపల]

సంబోధన ప్రథమ

(1) ఎదుటివారిని పిలిచి మాట్లాడటాన్ని సంబోధన అంటారు. ప్రథమావిభక్తి రూపాలనే సంబోధనలో గూడ వాడుతారు. కాని ఏకవచనంలో కొద్ది మార్పు ఉంటుంది.

बालः (ప్రథమ) बालाः (ప్రథమ)

[illegible] ! (సంబోధన) बालाः ! (సంబోధన)

(2) తెలుగులో ఓ బాలుడా అన్నట్లుగా, సంస్కృతంలో 'हे' అనే అవ్యయాన్ని [illegible] చేర్చి हे बाल ! అని కూడా అనవచ్చును.

ద్వివచనాలు

సంస్కృతంలో ద్వివచనాలు మూడు మాత్రమే అనవచ్చును.

(1) 'बालौ' అను ప్రథమాద్వివచనమే సంబోధన ప్రథమ లోను ద్వితీయలోను ఉంటుంది. (సందర్భాన్నిబట్టి అర్థం తెలుసుకొనవలెను).

(2) ఇట్లే తృతీయ, చతుర్థి, పంచమీ విభక్తులలో ఒకే రూపం ఉంటుంది.

बालाभ्याम् (तृ. वि. द्वि) = ఇద్దరు పిల్లలచేత
बालाभ्याम् (च. ,, ,,) = ,, ,, కొరకు
बालाभ्याम् (पं. ,, ,,) = ,, ,, నుండి
(రి) షష్ఠీ, సప్తములలో ఒకే రూపం ఉంటుంది.
बालयोः (ष) = ఇద్దరు పిల్లలకు
बालयोः (स) = ,, ,, యందు

సూచన :

(ఈ ద్వివచనప్రయోగం భాషలో తక్కువైనా కళ్ళు, కాళ్ళు, చేతులు, చెవులు మొ. అవయవాలను చెప్పేటపుడు, తల్లిదండ్రులు మొదలగు ఇట్టి పదాలలోను తప్పక ఉపయోగపడుతుంది.

నపుంసకశబ్దాలలో ఇతరవిభక్తులు

వనం, ఫలం మొదలగు నపుంసకలింగశబ్దాలలో ప్రథమావిభక్తి వలెనే ద్వితీయ కూడా ఉండును. తృతీయ మొదలు సప్తమివరకుగల విభక్తులలో పుంలింగరూపాలవలెనే నపుంసకలింగ శబ్దరూపాలు కూడా ఉంటాయి.

ఉదా—

बालेन – बालाभ्याम् – बालैः
वनेन – वनाभ्याम् – वनैः

ప్రధాన సూచన—

ఈ పాఠములో ఇచ్చిన శబ్దరూపాలను చూచి ఈ రీతిలో మిగిలిన శబ్దరూపములను చెప్పుకొనునపుడు ఈ సూచనను గుర్తుంచు

కానవలెను. సాధారణముగా ర, ష, లతో కూడిన శబ్దములలో తృతీయ, షష్ఠి విభక్తులలో కన్పించు నకారము 'ణ' గా మార్పు నొందును.

ఉదా :-

बालेन – रामेण – शिष्येण

बालानाम् – रामाणाम् – शिष्याणाम्

పదకోశము —

अर्जुनः (पुं) అర్జునుడు

आकाशः (पुं) ఆకాశము

आपणिक. (पुं) వర్తకుడు

आमलकम् (नपुं) ఉసిరికాయ

उग्रः (पुं) తీవ్రమైన

चन्द्र. (पुं) చంద్రుడు

पर्वतः (पुं) పర్వతము

पाचकः (पुं) వంటవాడు

बुधः (पुं) బుధుడు (గ్రహము) పండితుడు

भक्त (पुं) భక్తుడు

वीरः (पुं) వీరుడు

सूदकः (पुं) వంటవాడు

सेवकः (पुं) సేవకుడు

हरः (पुं) శివుడు

వాక్యనిర్మాణము :—

बालाः ग्रामं गच्छन्ति = పిల్లలు గ్రామమునకు (గ్రామమునుగూర్చి) వెళ్లుచున్నారు.

देवं वन्दे = దేవుని నమస్కరిస్తున్నాను. (నేను)

(తెలుగులో షష్ఠి వాడుట అలవాటు. కాని సంస్కృతములో ద్వితీయయే వాడవలెను)

हृदयम् वेपते = హృదయము వణకుచున్నది.

शिष्यः आचार्यं सेवते = శిష్యుడు ఆచార్యుని సేవించుచున్నాడు.

आपणिकस्य [illegible] [illegible] = వర్తకుని ధనము వృద్ధిపొందుచున్నది.

ग्रीष्मे सूर्यः चण्डः भवति = వేసవిలో సూర్యుడు తీవ్రముగా ఉండును.

सिंहाः पर्वतेषु वसन्ति = సింహములు పర్వతములలో నివసించుచున్నవి.

मयूरः वृक्षेषु भ्रमति = నెమలి చెట్లపై తిరుగుచున్నది/ తిరుగును.

అభ్యాసము – 1

క్రింది పదములను సంస్కృతములోనికి మార్చుడు.

1. ధనము కొరకు 2 వనములయందు [illegible] కళ్ళు 4. సుఖముతో 5 అరణ్యములను 6. సూర్యునకు 7. వృక్షమునందు 8. గుణములచే 9. చెట్టునుండి 10 శిష్యుని మీద.

(నిత్యవ్యవహారంలో మనం వాడే నుండి, నుంచి, మించి మొదలగు విభక్తులకు సంస్కృతంలో పంచమీవిభక్తి వాడుకొనవలెను అట్లే 'మీద' [illegible] వ్యవహరించే చోట సప్తమీవిభక్తి వాడుకొనవలెను.)

అభ్యాసం - 2

క్రింది పదములను తెలుగులోనికి అనువదించుడు.

1. सूर्येण 4. गुणेषु 7. मेघाभ्यां
2. अनुजस्य 5. सिंहात् 8. वस्त्रे
3. काकानां 6. फलाय 9. धनेन
10. नगरेभ्य:

అభ్యాసము - 3 [అనువాదము]

1. సూర్యునకు నమస్కరించుచున్నాను.
2. చెట్టు మీద పండ్లు ఉన్నవి.
3. మీరు పిల్లవానిని చూచుచున్నారు.
4. చెట్టు నుండి పండు పడుచున్నది.
5 పిల్లవాడు తండ్రితో వెళ్ళుచున్నాడు.
6 ధర్మము రాముని కాపాడుచున్నది.

ఆరవ పాఠము

ఈ పాఠములో మరికొన్ని క్రొత్త ధాతువులను వర్తమానార్థములో పరిచయము చేసుకొనండి. 1. भज् (సేవించుట) 2. यज् (యాగము చేయుట) वप् (విత్తనములు చల్లుట) 4. वह् (పొందించుట, మోయుట) అను ధాతువులు పరస్మైపదరూపములతోపాటు ఆత్మనేపదములుగా కూడ ఉంటాయి. (అనగా 8, పాఠములలోని రెండు విధములైన ప్రత్యయాలు వీటిపై చేరును. అందుచే వీటిని "ఉభయపదులు" అందురు)

उदाहरणम्

परस्मैपदरूपाणि	आत्मनेपदरूपाणि
भजति भजतः भजन्ति	भजते भजेते भजन्ते
भजसि भजथः भजथ	भजसे भजेथे भजध्वे
भजामि भजावः भजामः	भजे भजावहे भजामहे

ఇట్లే భజతి - भजते, वहति - वहते, वेपति - वेपते వంటి రీతిగా ఆ ధాతువులు రెండు రీతులలో సాగును.

ఈ క్రింద నిమ్న ధాతువులు పరస్మైపదులు మాత్రమే.

ధాతువు	అర్థము	ప్రారంభరూపము
5. तॄ	(తరించుట, దాటుట)	तरति
6. कृष्	(లాగుట, దున్నుట ఒరిపిడి పెట్టుట)	कर्षति
7. सृ	(గమనము, వెళ్ళుట, ప్రసరించుట)	सरति

ఈ 'సృ' ధాతువు 'పరుగెత్తుట' అను అర్థమును గూడనిచ్చును. అపుడు దాని రూపము 'धावति' అని ఉండును.

8. हस्	(నవ్వుట)	हसति
9. क्रीड्	(ఆటలాడుట)	क्रीडति
10. नम	(వంగుట నమస్కరించుట)	नमति
11. पत्	(పడుట)	पतति
12. लप्	(మాట్లాడుట)	लपति

పదకోశము —

[redacted]	(पुं)	సోమరి
आसनम्	(नपुं)	పీట/కుర్చీ
एकदा	(अव्य)	ఒకప్పుడు
कन्दुकः	(पुं)	[redacted]
करः	(पुं)	చేయి
क्षीरम्	(नपुं)	పాలు
[redacted]	(पुं)	ఏనుగు
गृहम्	(नपुं)	ఇల్లు
[redacted]	(पुं)	కుండ
[redacted]	(अव्य)	తరువాత/అందువలన
तापसः	(पुं)	ముని
पत्रम्	(नपुं)	ఆకు/కాగితము
पथिकः	(पुं)	బాటసారి
पश्चात्	(अव्य)	వెనుక
पुरः	(,,)	ఎదుట, ముందు
पुष्पम्	(नपुं)	పూవు
पोतः	(पुं)	చిన్న పడవ
बीजम्	(नपुं)	విత్తనము
भूपालः	(पुं)	[redacted]
[redacted]	(पुं)	నాగలి
विद्यालयः	(पुं)	పాఠశాల
वृषभः	(पुं)	ఎద్దు
शकटम्	(नपुं)	బండి
सुन्दरः	(पुं)	అందమైన (వి) [redacted]
हलिकः/ हालिकः	(पुं)	రైతు
अयम्	(पुं)	ఇతడు, వీడు, ఇది
अमी	(पुं)	వీరు, ఇవి
सः	(पुं)	అతడు, వాడు
ते	(पुं)	వారు, [redacted]

వాక్యనిర్మాణము :—

[redacted] सत्यं वदति = ఇతడు [redacted] పలుకుచున్నాడు.

सः ग्रामे वसति = అతడు గ్రామములో నివసించుచున్నాడు.

बालः क्रीडति = [redacted] ఆడుచున్నారు.

पथिकः प्लवेन तरति = బాటసారి చిన్న పడవతో దాటుచున్నాడు.

पौराः नृपालं भजन्ति = పౌరులు రాజును సేవించుచున్నారు.

कृषिकः उच्चैः हसति = రైతు పెద్దగా నవ్వుచున్నాడు.

[redacted] शनैः वदसि = నీవు మెల్లగా మాట్లాడుచున్నావు.

वृषभः शकटं वहति = ఎద్దు బండిని లాగుచున్నది.

तापसाः सदा यजन्ते = ఋషులు ఎల్లప్పుడు యాగములు చేయుదురు.

—:0 — 0:—

అభ్యాసము - 1

తెలుగులోనికి అనువదింపుడు—

1. अहं सत्यं वदामि ।
2. त्वं कन्दुकेन क्रीडसि ।
3. त्वम् अश्वात् पतसि ।
4. वयम् उच्चैः हसामः ।
5. वृक्षाः फलैः नमन्ति ।

అభ్యాసము - 2

సంస్కృతములోనికి అనువదింపుడు—

1. ఏనుగు తొండముతో నీటిని త్రాగుచున్నది.
2. కుండ అందముగా ఉన్నది.
3. వారు [redacted] వెళ్ళుచున్నారు.

4. వీరు ముందు వెళ్ళుచున్నారు.

5. సోమరి చెట్టునుండి పడుచున్నాడు.

అభ్యాసము - 3

వ్యతిరేకపదములు వ్రాయండి —

1. पुत्रः [redacted]
2. एकदा [redacted]
3. [redacted] x
4. कृष्णः [redacted]

రిక్తస్థానములు పూరించుడు —

1. [redacted] — तिष्ठति ।
2. अयं गृहे — ।
3. हलिकः लाङ्गलेन क्षेत्रम् — ।
4. गृहस्य समीपे विद्यालयः — ।

—:o — o:—

ఏడవ పాఠము

ధాతువులకు ముందు 'ఉపసర్గలు' కొన్నిచోట్ల చేర్చబడు చుండును ఇవి చేరుటవలన ధాతువుల అర్థాలు కొన్నిచోట్ల ఎక్కువగా మార్పు చెందకపోయినా మరికొన్నిచోట్ల పూర్తిగా మారిపోవును. ఇంతకుముందు పాఠములలో పరిచయము చేయబడిన ధాతువులపై ఉపసర్గలు చేర్చుటచే ఏర్పడు క్రొత్తధాతువులను చూడండి—

ఉపసర్గలతో కలియుటచే అర్థములు మార్పుపొందినవి.

विकुरुते = చేయుచున్నాడు
संनह्यते = ఎక్కుపెట్టుచున్నాడు
दुर्वदते | = చెడుగా
अपवदते | మాట్లాడుచున్నాడు
आवर्तते = మరలివచ్చుచున్నాడు.
उत्तिष्ठति = లేచుచున్నాడు
प्रभवति = పుట్టుచున్నాడు
సమర్థుడగుచున్నాడు
सम्भवति = పుట్టుచున్నాడు
आविर्भवति = కన్పట్టుచున్నాడు
प्रादुर्भवति = ప్రత్యక్షమగుచున్నాడు
अभिभवति = తిరస్కరిస్తున్నాడు
उद्भवति = పుట్టుచున్నాడు
पराभवति = అవమానిస్తున్నాడు
आकर्षति = ఆకర్షిస్తున్నాడు
विलपति = ఏడుస్తున్నాడు
आगच्छति = వస్తున్నాడు
निर्गच्छति = బయటకు వెడుతున్నారు
सङ्गच्छते = కల్సుకొంటున్నాడు.
अधिगच्छति = పొందుతున్నాడు.
उद्गच्छति = [illegible] వస్తున్నది.

అర్థము మార్పుపొందనివి, కొద్దిగా మార్పుకలవి

अभिवादते = నమస్కరిస్తున్నాడు
सम्भाषते = మాట్లాడుచున్నాడు
संवर्धते | = బాగుగా
परिवर्धते | పెంపొందు
अभिवर्धते | చున్నాడు
विद्योतते = బాగా ప్రకాశించుచున్నాడు
आलपति = మాట్లాడుచున్నాడు
संलपति =
निवसति | = ఉంటున్నాడు
| నివసిస్తున్నాడు
संभ्रमति = తొట్రుపడుచున్నాడు
आपतति = పైనపడుచున్నది
निपतति | = పడుచున్నది
| క్రిందపడుచున్నది
उत्पतति = ఎగురుచున్నది

పదకోశము			కొన్ని ముఖ్యమైన అవ్యయముల పదకోశము	
आवर्तः	(पुं)	సుడిగుండము	अतीव | अत्यन्तम्	మిక్కిలిగా | [illegible]
वस्त्रम्	(नपुं)	వస్త్రము	अपि	,, కూడా
जनः	(पुं)	[illegible]	इति	,, [illegible]
देहः	(पुं)	శరీరము	इव	,, వలె
[illegible]	(पुं)	చిగురుటాకు	एव	= ఏ(మాత్రమే)
पादः	(पुं)	పాదము	किल	,, [illegible]
भुजः	(पुं)	చేయి	खलु	,, గదా
मुखम्	(नपुं)	[illegible] (నోరు)	मुहुः/मुहुर्मुहुः	= [illegible]
मूढः	(पुं)	మూర్ఖుడు	वृथा	,, వ్యర్థము
हस्तः	(पुं)	చేయి	सह	,, కూడ

ఇంతకు ముందు పాఠాలలో अस्मद्, युष्मद् శబ్దముల ప్రథమా రూపములను తెలుసుకున్నారు. ఇతర విభక్తులలో [illegible] శబ్దముల రూపములను ఇచట కనుగొనండి—

अस्मद्

एकवचनम्	[illegible]
माम् = నన్ను	अस्मान्, [illegible] = మమ్ము
मया = నాచేత	अस्माभिः = మాచేత
मह्यम् = నా కొఱకు	अस्मभ्यम् = మా కొఱకు
मत् = నా వలన	अस्मत् = మా వలన

मम | = నాకు	अस्माकं | = మా,
मे | నాయొక్క,	नः | మాయొక్క
मयि = నాయందు,	अस्मासु = మాయందు

युष्मद्

त्वाम् = నిన్ను,	युष्मान्, | = మిమ్ములను,
	वः | మిమ్ము
त्वया = నీచేత,	युष्माभिः = మీచేత
तुभ्यम् = నీకొరకు,	युष्मभ्यम् = మీకొరకు
[illegible] = నీవలన,	युष्मत् = మీవలన
तव,ते = నీయొక్క	युष्माकं | =మీయొక్క
	वः |
त्वयि = నీలో, నీయందు	युष्मासु = మీలో, మీయందు

వాక్యనిర్మాణము —

बालः मया सह आगच्छति=బాలుడు నాతోగూడ వచ్చుచున్నాడు.
सः त्वया सह सम्भाषते=వాడు నీతోగూడ మాట్లాడుచున్నాడు.
चक्रं सम्यक् आवर्तते=చక్రము బాగుగా తిరుగుచున్నది.
चन्द्रः आकाशे विद्योतते=చంద్రుడు ఆకాశములో ప్రకాశించు చున్నాడు.

तव ज्ञानं परिवर्धते=నీ జ్ఞానము వృద్ధిచెందుచున్నది
हस्ताभ्यां वन्दे अहम्=రెండుచేతులతో నేను నమస్కరిస్తున్నాను.
अर्जुनः बाणं सन्धत्ते=అర్జునుడు బాణము నందించుచున్నాడు.
समुद्रे [illegible] नि सम्भ्रमन्ति=సముద్రములో నీళ్ళు తిరుగుచున్నవి
सिंहात् गज इव त्वं रामात् प्रवेपसे=సింహమువలన ఏనుగవలె నీవు రామునివలన వణకుచున్నావు.
अहं [illegible] सम्भाषामि खलु=నేను నీతో మాట్లాడుచున్నానుగదా.

అభ్యాసము - 1

క్రింది వాక్యములను తెలుగులోనికి అనువదింపుడు—

1. जनाः मूढ अपभाषन्ते ।
2. वृक्षे पल्लवाः उद्गच्छन्ति ।
3. तनयः अभिवर्धते ।
4. जनकः तनयेन सह गच्छति ।
5. आवर्ते जलं परिभ्रमति ।
6. देवः भक्तस्य पुरः आविर्भवति ।
7. तव ज्ञानम् अभिवर्धते ।
8. अहम् आगच्छामि ।
9. इदं पाठं अधिगच्छसि ।
10. वृक्षे पत्राणि विद्योतन्ते ।

అభ్యాసము - 2

సంస్కృతములోనికి మార్చండి—

1. [redacted] బిగ్గరగా ఏడ్చుచున్నాడు.
2. [redacted] విద్యార్థి నన్ను లాగుచున్నాడు.
3. ప్రవాహములో చేప మాటిమాటికి ఎగురుచున్నది.
4. దేవుడు భక్తుని యెదుట ఆవిర్భవించుచున్నాడు.
5. చెట్లనుండి ఆకులు రాలుచున్నవి.
6. [redacted] మూర్ఖుడు తిట్టుచున్నాడు.

అభ్యాసము - 3

రిక్తస్థానములను పూరింపుడు-

1. जनाः मूढं —
2. [illegible] गृहात् —
3. इमे वृथा —
4. मर्कटः वृक्षे वृथा —
5. वृषभो मम शकटं

అభ్యాసము - [illegible]

'యుష్మద్' శబ్దరూపములతో నింపండి-

1. — वन्दे ।
2. — सह आगच्छामि ।
3. — सः अधिकः ।
4. — पुत्रः अतीव सुन्दरः ।
5. — अयं बालः साधुः ।

—: ◘ :—

- సంధులు -

I అ, ఇ, ఉ, ఋ అనే అచ్చులకు అవే అచ్చులు (హ్రస్వము లైనను, దీర్ఘములైనను) పరమైనపుడు రెండు అచ్చులు కలిసి దీర్ఘముగా రూపొందును. దీనికి 'సవర్ణదీర్ఘసంధి' అని పేరు.

యథా —

1. मम + अपि = ममापि
2. तव + अपि = तवापि
3. अति + इव = अतीव

ii अन्ये + अहम् అను పదాలు కలిసినచో (సంధిని పొందితే) 'अन्येऽहम्' [illegible] యగును.

iii. ఏ, ఓ అను అచ్చులకు హ్రస్వమైన అకారము పరమైనచో సంధి కలిగి, ఏకార ఓకారములే మిగులును. అకారము వేరుగా కన్పింపదు. విడదీయునపుడు 'అ' కారమునకు గుర్తుగా నుండునని [illegible] అను చిహ్నమును చేర్చి [illegible] (जानम्), [illegible] + [illegible] [illegible] మొ॥వి ఇట్లే అని గ్రహింపగలరు.

iiii యణాదేశసంధి —

इ, उ, ऋ, ऌ అను వర్ణములకు అచ్చుపరమైనపుడు వాటికి य्, व्, र्, ल् అను హల్లులుగా మార్పుకల్గును. (అ అచ్చులకు అ అచ్చులే పరమైనపుడు మాత్రము [illegible] సంధి రాదు)

गच्छति + एव — गच्छत्येव

गच्छत् + इ + एव   गच्छत् + य् + एव

ఇందు 'इ' కారము [illegible] కారముగా మారినది.

साधु + इति = साध्विति । (బాగుబాగని)

ఎనిమిదవ పాఠము

I నిషేధార్థకములు —

సంస్కృతమున न అను అవ్యయము స్వయముగాగాని [illegible] మొదలగు అవ్యయములతో కలసిగాని (न + एव = नैव) నిషేధార్థ[illegible] నిచ్చును.

न = లేదు/కాదు.

नैव = లేనే/లేదు.

गच्छति — न गच्छति–వెళ్ళుటలేదు (నిషేదార్థకము)
वसति — न वसति–ఉండుటలేదు/(లేరు)
पठति — नैव पठति (చదవనే చదువుట లేదు)
रामः —न रामः (రాముడు కాడు) మొ॥

॥ ప్రశ్న - విధినిషేధములు —

సంస్కృతమున किम्, [redacted] శబ్దములను ప్రశ్నార్థకములుగా ప్రయోగించి ప్రశ్నార్థకవాక్యములను తయారుచేయవచ్చు.

[redacted] —

वसति = నివసిస్తున్నారు.
वसति किम्? | = నివసిస్తున్నారా?
वसति वा? |

ఆ ప్రశ్నలకు సమాధానము చెప్పునపుడు అంగీకారసూచకముగా सत्यम्, बाढम्, अथकिम्, तथैव, आम् అనువానిని. నిషేధసూచకముగా नहि అనుదానిని ముందుచేర్చి వాక్యనిర్మాణము చేసుకొనవలెను.

1. रामः गच्छति किम्? = రాముడు వెళ్ళుచున్నాడా?
   रामः न गच्छति । = రాముడు వెళ్ళుటలేదు.

2. [redacted] पठति किम्? = బాలుడు చదువుచున్నాడా?
   अथकिम्, [redacted] पठति = అవును, బాలుడు చదువుచున్నారు.

3. किं जनकः आगच्छति? = తండ్రి వచ్చుచున్నాడా?
   आम्, [redacted] आगच्छति। = అవును, నిజమే తండ్రి వచ్చుచున్నారు.

4. शिष्यः किं तूष्णीं तिष्ठति? = శిష్యుడు ఊరక ఉన్నాడా?
नहि नहि; शिष्यः नैव तूष्णीं तिष्ठति = కాదు/లేదు
శిష్యుడు ఊరక ఉండుటే లేదు.

5. वानरः किं त्वरते = కోతి తొందర పడుచున్నదా?
नहि. नहि; वानरः नैव त्वरते। = లేదు, కోతి తొందరపడుటే లేదు.

[illegible] किं त्वं गच्छसि? = నీవు వెళ్ళుచున్నావా?
नहि, अहं न गच्छामि = లేదు; నేను వెళ్ళుటలేదు/వెళ్ళను.

7. किं त्वं खादसि? = నీవు తినుచున్నావా?
आम्, अहं खादामि = అవును, నేను తింటున్నాను.

8. किं मयूरः नृत्यति? = నెమలి నృత్యము చేయుచున్నదా?
एवम्, मयूरः नृत्यति = అవును, నెమలి నృత్యమునే చేయుచున్నది.

ప్రశ్నార్థక విభక్తి రూపములు –

'किम्' అను సర్వనామశబ్దముయొక్క విభక్తిరూపములతో ప్రశ్నార్థక వాక్యములు తయారగును. 'किं' శబ్దమునకు పుంలింగములో कः (प्र. वि) कम् (द्वि) केन (तृ) कस्मै (च) कस्मात् (पं) कस्य (ष) कस्मिन् (स) [illegible] ఏకవచనరూపము లుండును.

ఇట్లే బహువచనములలో
के (प्र) कान् (द्वि) कैः (तृ) केभ्यः (च) (పం)
[illegible] (ष) केषु (स) అను రూపములుండును.

[illegible] ద్వివచనములు — कौ (प्र) काभ्याम् (तृ, [illegible] प) कयोः (ష, స) అని పూర్వము నేర్చుకున్న [illegible] राम మొ॥ శబ్దరూపముల వలెనే ఉండును.

సూచన—

సర్వనామశబ్దములలో ప్రధానమైన సర్వశబ్దరూపములు కూడ [redacted] వివరముగా చెప్పుకొనవచ్చును.

सर्वः - सर्वे ; सर्वं - सर्वाणि ; सर्वस्मिन्- सर्वेषु అను రీతిలో పూర
(प्र) (द्वि)

[redacted] టుండును. అనగా ప్రథమ, షష్ఠి బహువచనములు, చతుర్థి, పంచమి, సప్తమి, ఏకవచనములు మాత్రమూ సాధారణమైన [redacted] రాంతములకు - [redacted] సర్వనామములకు వేరుగా ఉండునన్న మాట.

रामाः, रामाय, रामात्, रामाणां, रामे
सर्वे, सर्वस्मै, सर्वस्मात् सर्वेषां, सर्वस्मिन् ।
ప్రశ్నార్థకమైన 'కిం' శబ్దము నపుంసకలింగములో—
किम् (प्र), [redacted] (द्वि) कानि (ब) [redacted] ప్రథమా, ద్వితీయా విభక్తులలో ఉండును [redacted] అన్ని విభక్తులలో మారుచుండును. సమాధానము నందలి వచనము, లింగములను బట్టి పై ప్రశ్నార్థకపదములను ప్రయోగించుకోవాలి.

[redacted] युवाम्? = మీరిద్దరు ఎవరు?
आवाम् बालौ = మేమిద్దరము బాలురము.

ఇందు బాలశబ్దము పుంలింగము [redacted] 'कौ' [redacted] ప్రశ్నార్థకము పుంలింగములోనే కలదు. ఇట్లే మరికొన్నింటిని పరిశీలించండి.
त्वं [redacted] पुत्रः ? = నీవు ఎవరి పుత్రుడవు?
अहं नारायणस्य पुत्रः = నేను నారాయణునియొక్క పుత్రుడను.
किं काव्यं पठसि ? = ఏ కావ్యమును చదువుచున్నావు?
रघुवंशकाव्यं पठामि = రఘువంశకావ్యమును చదువుచున్నాను.

మొ॥వి.

'किम्' శబ్దమునకు సంబంధించినవే పెక్కు అవ్యయములు ప్రశ్నార్థకములుగా వాడబడుచున్నవి. వీటికి సరిపోవునట్లుగా సమాధానములలో వాడదగిన పదములను గూడ ఇచట గమనించండి.

కాలార్థకములైన ప్రశ్నవాచకములు సమాధానములు

कदा - ఎప్పుడు?	तदा - అపుడు
कदाप्रभृति = ఎప్పటినుండి?	इदानीं, अद्य = ఇపుడు, ఈరోజు
	सदा, सर्वदा = ఎల్లప్పుడు
	तदा प्रभृति = అప్పటినుండి
किमर्थम् = ఎందుకు? (కిం+అర్థ)	तदर्थम्, एतदर्थम् = అందుకు, ఇందుకు
कुतः ? = ఎందువలన कस्मात् ఎక్కడినుండి?	ततः | అతః | - అందువలన
कुत्र ? क्व ? = ఎక్కడ, कस्मिन् प्रदेशे?	तत्र = అక్కడ, इह, अत्र = ఇక్కడ
कथं, केन प्रकारेण = ఎట్లు	तथा = అట్లు
	इत्थम्, एवम् = ఇలాగు
कीदृशः ? = ఎటువంటివాడు?	कति - ఎన్ని, ఎందఱు?
तादृशः - అటువంటివాడు	पौराः = పౌరగణ
एतादृशः - ఇటువంటివాడు	धनिनः - పెద్దవాడు.
मित्रम् (न) - చెలికాడు	पात्रम् - యోగ్యుడు/ గిన్నె
मित्रः (पुं) - సూర్యుడు	

కొన్ని ప్రశ్నలు - సమాధానములు—

(त्वं) कुत्र गच्छसि ? = నీవెక్కడికి వెళ్ళుచున్నావు?

(अहं) ग्रामं गच्छामि = నేను గ్రామమునకు వెళ్ళుచున్నాను.

कुतः आगच्छसि = ఎక్కడనుండి వస్తున్నావు.

ग्रामात् आगच्छामि = ఊరునుండి వస్తున్నాను.

सः कथं पठति ? = అతడెలా చదువుచున్నాడు.

सम्यक् पठति = బాగుగా చదువుచున్నాడు.

तव शिष्यः कीदृशः = నీ శిష్యు డెటువంటివాడు?

मम शिष्यः साधुः = నా శిష్యుడు మంచివాడు.

—: o :—

అధ్యాయము - 1

సంస్కృతములో సమాధానముల నివ్వండి—

1. अद्य त्वं कुत्र गच्छसि ?
2. उपाध्यायः कथं वर्तते ?
3. केन सम्भाषसे ?
4. अयं कस्य पुत्रः ?
5. कुतः आगच्छति ?
6. अन्नं कस्मिन् वर्तते ?
7. किमर्थम् अयं विलपति ?
8 कदाप्रभृति त्वम् अत्र वर्तसे ?

అధ్యాయము - 2

జతపరచండి—

1. पठसि ? कुत्र

2. वदसि? किं कार्यं
3. गच्छसि? [redacted]
4. हससि [redacted]
5. सह क्रीडसि कस्य

అభ్యాసము - 3

సంస్కృతములోనికి అనువదించండి —

1. నీవు ఇందు గొరకు వచ్చితివా?
2. వాడు ఇక్కడకు ఎందుకు వచ్చినాడు?
3. అప్పుడు మొదలు నేను ఇక్కడే ఉన్నాను.
4. నీ మిత్రుడు ఎక్కడకు వెళ్ళుచున్నాడు?

తొమ్మిదవ పాఠము

ఇకారాన్తములైన హరి, గిరి మొదలగు శబ్దాలు

ఉకారాన్తములైన గురు, శంభు ,, ,,

ఈ యీ విభక్తులలో వాటిరూపాలు తెల్సుకొనండి.

శబ్దము		అర్థము	ప్ర.ఏ.	ప్ర.బ.
హరి	=	విష్ణువు	హరిః	హరయః
అగ్ని	=	అగ్ని,నిప్పు	అగ్నిః	అగ్నయః
[redacted]	=	కొండ	గిరిః	గిరయః
అరి	=	శత్రువు	అరిః	అరయః
[redacted]	=	సూర్యుడు	రవిః	రవయః

శబ్దము		అర్థము	ప్ర.ఏ.	ప్ర బ
కవి	=	కవి	కవిః	కవయః
ముని	[redacted]	[redacted]	మునిః	మునయః
ఋషి	=	,,	ఋషిః	ఋషయః

[redacted] ఇకారాంత శబ్దాలు ఇతర విభక్తులలో ఇట్లు ఉండును

విభక్తి	ఏ.వ	బ.వ.	అర్థము
ద్వి.వి.	కవిమ్	కవీన్	(కవిని-కవులను)
తృ.వి.	కవినా	కవిభిః	(కవిచేత-కవులచే)
చ.వి.	కవయే	కవిభ్యః	(కవికొరకు కవులకొరకు)
పం.వి.	కవేః	కవిభ్యః	(కవివలన-కవులవలన)
ష.వి.	కవేః	కవీనామ్	(కవియొక్క- కవులయొక్క)
స.వి.	కవౌ	కవిషు	(కవియందు, కవులయందు)

సూచన--

శబ్దములపై చేరు చతుర్థీ, పంచమీ విభక్తుల బహువచనాలు ఎప్పుడూ ఒకటిగానే ఉంటాయి. అకారాంతములు కాని శబ్దాలలో పంచమీ, షష్ఠీ విభక్తుల ఏకవచనాలుకూడా ఒకేరూపంలో ఉండును. ఇకారాంత శబ్దములలో (सखि) [redacted] = స్నేహితుడు, पति = భర్త, అను రెండును విశిష్టశబ్దములు

[redacted] सखायौ सखायः

हे सखे हे सखायौ हे सखायः

सखायम् सखायौ सखीन् అనునవి 'सखि' శబ్దరూపములు ప్రథమా, సంబోధన ప్రథమా, ద్వితీయలలో ఉండును. అట్లే తృతీయనుండి గల విభక్తులలో—

सख्या — (तृ)   सख्ये (च)
सख्युः — (पं) (ष)   सख्यौ (स) అను ఏకవచనరూపములు విశేషముగా నుండును. ప్రతిశబ్దమునకుగూడ 'తృతీయ' మొదలు రూపములు [illegible] విధముగనే యుండును. మిగిలిన రూపములన్నియు హరిశబ్దమువలెనే ఉండును.

ఉకారాన్తములు: —

ఉకారము అంతమందుగల गुरु, विष्णु, भानु మొ॥గు శబ్దాలు కూడా కొద్ది తేడాతో ఇకారాంతముల వలెనే ఉంటాయి.

ప్రథమా విభక్తి   चतुर्थीविभक्ति

(ए.व)   ब.व)

कवि — कवयः   कवये

गुरुः — गुरवः   गुरवे

सम्बोधनप्रथमा

कवे! — गुरो!

సూచన:—

ఇకారాన్తములలో ఏకారమున్నచోట్ల ఉకారాంతములలో ఓకారము ; యకారమున్నచోట్ల వకారము - మార్పు చేసుకోవలెను. [illegible] విధముగు ఒకటి, రెండు మార్పులను గుర్తు ఉంచుకొని ఉకారాంతములకుకూడా రూపాలను తెలుసుకోవలెను.

నపుంసకములు :—

वारि = నీరు, अश्रु = [illegible] మొదలగునవి వరుసగా ఇకారాన్త, ఉకారాన్త నపుంసకలింగములు.

[illegible] శబ్దాలు ప్రథమా విభక్తిలో

	ఏ.వ	బ.వ.
ప్ర.వి	**वारि**	**वारीणि**

ద్వితీయలో కూడా మరల ఇవే రూపాలు ఉంటాయి. ఇక తృతీయ మొదలు ఏకవచనరూపాలిట్లా ఉంటాయి.

वारिणा (तृ॰ वि)

నీటిచే, నీటితో **मधुना** = తేనెచే

वारिणे (च॰ वि) = నీటికొరకు

मधुने (च॰ वि) = తేనెకొఱకు,

वारिणः (पं॰ वि) = నీటి వలన, నీ

" (ष॰ वि) = నీటియొక్క

मधुनः (पं॰ वि) = తేనెవలన

(ष॰ वि) = తేనెయొక్క

वारिणि (स॰ वि) = నీటియందు

मधुनि (स॰ वि) = తేనెయందు

[illegible] విధంగా ఏకవచనాలలో కొంత మార్పున్నా, [illegible] శబ్దాల బహు వచనాలు పుంలింగరూపాలుగానే ఉంటాయి.

సూచన :—

ఇక, [illegible] శబ్దముల ద్వివచనరూపాలను గమనించండి.

ఇకారాంత

	పుంలింగము	నపుంసకము
ప్రథమాద్వితీయా విభక్తులు	[illegible]	**वारिणी**

తృతీయా, చతుర్థీ,పంచమీ ,, कविभ्याम् वारिभ्याम्

షష్ఠీ, పంచమీ ,, कव्योः वारिणोः

ఉకారాంత

పుంలింగము — నపుంసకము

ప్రథమా, ద్వితీయా విభక్తులు	गुरू	मधुनी
తృతీయా, చతుర్థీ,పంచమీ ,,	गुरुभ्याम्	मधुभ्याम्
షష్ఠీ, సప్తమీ ,,	गुर्वोः	मधुनोः

पदपरिचयः — పదపరిచయము

अद्रिः	पु	కొండ	कन्दुकः	पुं	బందుపు
आपणः	,,	దుకాణము	कपिः	,,	పూజ
इन्दुः	,,	చంద్రుడు	बाहुः	,,	చేయి
इन्द्रः	,,	ఇంద్రుడు	भानुः	,,	సూర్యుడు
वृण	,,	వేరి	मधु	,,	తేనె
कलङ्कः	,,	మచ్చ	वस्तु	न	వస్తువు
कश्चन	[redacted]	ఒకానొకడు	विनायकः	पुं	వినాయకుడు
काव्यम्	न	కావ్యము	विन्ध्यः	,,	వింధ్య పర్వతము
किरणः	पुं	కిరణము	[redacted]	,,	శిఖరము
तरुः	,,	చెట్టు	शीतम्	न	[redacted]
दिवा	अव्य	పట్టపగలు	शीतलम्	न	చల్లనైనది
नमः	,,	నమస్కారము	शैलः	पुं	పర్వతము
पशुः	पु	పశువు	सायम्	अव्य	సాయంకాలం
प्रातः	[redacted]	ఉదయము			

వాక్యనిర్మాణము—

विन्ध्य: [illegible] गिरि: = వింధ్య మనునది ఒకకొండ

रवि: दिवा द्योतते = సూర్యుడు పగలు ప్రకాశించుచున్నాడు.

मुनय: अरण्ये निवसन्ति – మునులు అరణ్యములో నివసించుచున్నారు.

कवि: काव्यं पठति – కవి కావ్యమును చదువుచున్నాడు/ను

इन्द्र: शैलानाम् अरि: = ఇంద్రుడు పర్వతములకు శత్రువు.

अग्नि: दहति वनानि = అగ్ని అడవులను దహించుచున్నాడు/ను.

वस्तूनि आपणे वर्तन्ते = వస్తువులు దుకాణములో ఉన్నవి.

भानो: किरणा: उष्णा: సూర్యుని కిరణములు వేడివి

इन्दो: किरणा: शीतला: = చంద్రుని కిరణములు చల్లనివి.

అభ్యాసము – 1

సంస్కృత విభక్తిరూపాలను కనుగొనండి.

अग्नि	— [सप्तमी ए.व]	पशु	— [ष. व]
बाहु	— [तृ - द्वि.वि]	भानु	— [द्वि.ए]
[illegible]	— [प्र . ब व]	[illegible]	— [प्र . ब]
रवि	— [तृ . ए. व]	किरण	— [स - ए]

అభ్యాసము – [illegible]

1. बाल: अल्पै: वस्तुभि: क्रीडति ।
2. इन्दु: आकाशे द्योतते ।
3. [illegible] देवान् पराभवति ।
4. कवे: वचनं मधुरं वर्तते ।

5. कुमारः शम्भुं प्रणमति ।

6. गुरवे नमः ।

7. वयं बन्धुभिः आगच्छामः ।

అభ్యాసము - 8

రిక్తస్థానములను సూచించిన శబ్దములకు తగిన విభక్తులను కూర్చి పూరించండి.

1. — — उत्पतन्ति [काक, आकाश]
2. विनायकः — पुत्र [शम्भु]
3. — पुष्पाणि विलसन्ति [तरु]
4. — मधु पिबामि [अस्मद्]
5. — कलङ्कः [illegible] [इन्दु]
6. वाहः — शिखरात् प्रवहति [अद्रि]

అభ్యాసము - [illegible]

సంస్కృతములో సమాధానమివ్వండి.

1. गुरुः किम् वदति ?
2. शिष्यः क्व गच्छति ?
3. त्वं किं पठसि ?
4. आपणे [illegible] वर्तन्ते ?
5. [illegible] [illegible] आगच्छति ?

సూచన :—

'नमस्' శబ్దము ప్రక్కనున్నప్పుడు [illegible] శబ్దము చతుర్థీ విభక్తిలో ఉండవలెను.

—: o :—

పదవ పాఠము

వర్తమానార్థములోనే మరికొన్ని ధాతువులను పరిచయం చేసుకొనండి—

1. हृ - (దొంగిలించుట, హరించుట, ఆకర్షించుట) (ఉభయపది) =हरति/हरते
2 भृ - भरण (భరించుట) „ =भरति/भरते
3. धृ - धारणे (ధరించుట) „ =धरति/धरते
4. नी (పొందించుట చేర్చుట) „ =नयति/नयते
5. राज् (ప్రకాశించుట) „ = राजति/राजते
6. पच् (వండుట) „ =पचति/पचते
7. वे - (నేయుట) „ =वयति/वयते

ఈ ధాతువులన్నింటికీ పరస్మైపద, ఆత్మనేపద ప్రయోగాలు రెండూ ఉంటాయి.

8. डी - (ఎగురుట) =डयते [आने]
9. लभ् - (పొందుట) =लभते „
10. दंश् - (కొరుకుట, కరచుట) =दशति (प.प)
11. दह् - తగులబెట్టు =दहति „
12. चल् | कम्प् | కదలుట =चलति „
13. जि - జయించుట =जयति „
14. त्यज - విడచుట =त्यजति „

15. क्रुध् - కోపగించు =क्रुध्यति ,,
16. घ्रा - వాసనచూచు =जिघ्रति ,,
17. स्मृ - స్మరించుట =स्मरति ,,
18. वद् - పలుకుట =वदति ,,
19. रुह् - మొలకెత్తు =रोहति ,,
20. कित् - జబ్బు బాగుచేయుట =चिकित्सति ,,
21. शप् - శపించు, తిట్టుట, ఒట్టుపెట్టుట =शपति ,,

పదకోశము —

अङ्कुरः	पुं	మొలక	पाकः	पुं	వంట
अनुग्रहः	,,	దయతలచుట	भीरुः	,,	భయపడువాడు
आग्रहः	,,	పట్టుదల/కోపము	युद्धम्	न	యుద్ధము
कालः	,,	కాలము	विग्रहः	पुं	పోట్లాట/ఆకారము
काष्ठम्	न	కట్టె	वैद्यः	,,	వైద్యుడు
कोपः	पुं	కోపము	सुगन्धः	,,	మంచివాసన
क्षालनम्	न	కడుగుట	हारः	,,	దండ
			पाचकः / सूदः	,,	వంటవాడు

వాక్యనిర్మాణము —

सः बालं गृहम् नयति = అతడు బాలుని ఇంటికి చేర్చుచున్నాడు.

सः बालः मां हसति = ఆ బాలుడు నన్ను గూర్చి నవ్వుచున్నాడు.

सः सुगन्धं जिघ्रति = అతడు మంచివాసనను పీల్చుచున్నాడు.

विहगाः उपरि डयन्ते = పక్షులు పైన ఎగురుచున్నవి.

सर्पाः दशन्ति = పాములు కరచుచున్నవి.

पाचकः अन्नं पचति = వంటవాడు అన్నము వండుచున్నాడు.

त्वमपि पचसि किम्? = నీవుకూడా వండుచున్నావా/వండుదువా?

तव नृत्यं मनोहरं वर्तते—నీ నృత్యము మనోహరముగా నున్నది.

मनोहरं ते गानं मे चित्तं हरति = మనోహరమైన నీ గానము నా మనస్సును హరించుచున్నది (ఆకర్షించుచున్నది

बुधः ज्ञानं लभते = పండితుడు జ్ఞానమును పొందుచున్నాడు.

అభ్యాసము - 1

తెలుగులోనికి అనువదించండి—

1. वयं जयामः ।
2. वयं धन लभामहे ।
3. तरोः पुष्पाणि पतन्ति ।
4. सोऽहं वदामि/त्यजामि ।
5. वीराः शत्रुं जयन्ति ।
6. वैद्यः सेवकाय कुप्यति ।

అభ్యాసము - 2

సంస్కృతములో సమాధానములివ్వండి—

1. त्वं कुतः पतसि ?
2. काष्ठानि को वा वहति ?
3. वीरः युद्धे केभ्यः कुप्यति ?
4. मां कुत्र नयसि ।

అధ్యాయము - 3

సంస్కృతములోనికి మార్చండి—

1. యోధులు ఇక్కడకు వస్తున్నారు.
2. ఎండ తీవ్రముగా నున్నది.
3. వాడు నీ అన్నమును తింటున్నాడు.
4. గురువులను నీవు చూచినావా?
5. నేను నేటినుండి కోపమును విడచుచున్నాను.

—: o :—

పదునొకండవ పాఠము

సర్వనామ శబ్దాలలో ప్రశ్నార్థకములైన 'కిం' శబ్ద రూపములను తెల్పుకున్నారు గదా! మరికొన్ని ముఖ్యమైన పుంలింగ సర్వనామ శబ్దములనిప్పుడు గమనించండి

[illegible] వాడు (అది), పుం॥ అర్థముల నిచ్చు 'తద్' అను సర్వనామము ప్రథమావిభక్తుల్లో ఇట్లుండును

ఈ, వీడు(ఇది) అను అర్థముల నిచ్చు ఏతద్, ఇదమ్-సర్వనామములు

ए.व	ब.व	ए.व	[illegible]
स·	[illegible]	एष:/अयं	एते/इमे
तम्	तान्	एतम्/इमम्	एतान्/इमान्
तेन	तैः	एतेन/अनेन	एतैः/एभि:

ए.व	[redacted]	ए.व	[redacted]
तस्मै	तेभ्य:	एतस्मै/अस्मै	एतेभ्य:/एभ्य:
तस्मात्	तेभ्य:	एतस्मात्/अस्मात्	,, ,,
तस्य	तेषाम्	एतस्य/अस्य	एतेषां/एषाम्
तस्मिन्	तेषु	एतस्मिन्/अस्मिन्	एतेषु/एषु

['తద్' శబ్ద రూపములకు ఏకారము ముందు చేర్చిన 'ఏతద్' శబ్ద రూపములన్నియు తయారగుచున్నవన్నమాట. అట్లే పూర్వపాఠములలో వచ్చిన కిం శబ్ద రూపములు [redacted] 'तद्' శబ్ద రూపములు ఒకే మాదిరిగా ఉండుటను గమనించండి]

ఏని ద్వివచనములు :-- तौ, एतौ అని ప్రథమా ద్వితీయలలోను
तान्भ्यां एताभ्यां అని తృతీయ చతుర్థి
పంచమీ విభక్తులలోను
तयो, एतयोः అని షష్ఠి సప్తములలోను
ఉండును

సూచన :--

( ) సంఖ్యా వాచకమైన एक (ఒకడు) శబ్దము పైన పేర్కొన్న 'तद्' శబ్ద ఏకవచనముల వలె ఉండును. (ఒక్కరినే బోధించే శబ్దము కనుక దీనికి ద్వివచన బహువచనాలు ఉండవు.)

एक: (प्र.वि)	एकस्मै (च.वि)	एकस्मिन् (स.वि)
एकम् (द्वि वि)	एकस्मात् (पं.वि)	
एकेन (तृ.वि)	एकस्य (ष.वि)	

2) [redacted] (ఇద్దరు) శబ్దము పైన పేర్కొన్న ద్వివచనములలో సమానముగా ఉండును. ఇద్దరిని మాత్రమే చెప్పుటచే దీనికి ఏకవచనముగాని బహువచనముగాని ఉండదు.

[redacted] (प्र.वि) द्वाभ्याम् [redacted].वि) द्वयोः (ष.वि)
द्वौ (द्वि.वि) द्वाभ्याम् (च.वि) द्वयोः (स.वि)
द्वाभ्याम् (पं.वि)

వరుసగా వీని అర్థములు —

ఇద్దరు, ఇద్దరిని, ఇద్దరిచే, ఇద్దరికొరకు, ఇద్దరివలన, ఇద్దరికి, ఇద్దరితో

పదపరిచయము —

[redacted] | [redacted] ఇతరులు (ఇది సర్వ శబ్దము వంటిది)
इतर |

వాక్యనిర్మాణము —

एतौ द्वौ मां नयतः । = వీరిద్దరు నన్ను తీసికొని పోవుచున్నారు.
तान् चोरान् जनाः हसन्ति । = అరయస్థులను గూర్చి జనులు నవ్వుచున్నారు.

[redacted] गुरुः कथं वदति? = నీ గురువు ఎట్లు చెప్పుచున్నాడు.
अस्य कुमारः कुत्र वर्तते ? = ఇతనియొక్క కుమారుడు ఎక్కడ ఉన్నాడు.

एतेषां शुकानां [redacted] मनोहरं खलु? = ఈ చిలుకలయొక్క పలుకులు మనోహరమైనవి గదా.

किमेवं मां वदसि? [redacted] నన్ను గూర్చి ఇట్లు పల్కుచున్నావేమి?

वैद्यः चिकित्सति । — వైద్యుడు చికిత్స చేయుచున్నాడు.

एभ्यः बालेभ्यः कुतः कुप्यसि? — [redacted] బాలురను ఎందువలన కోపగించుచున్నావు.

एषां पुस्तकानि कुत्र वर्तन्ते?= వీరియొక్క పుస్తకములు ఎక్కడ ఉన్నవి.

तेषां गोपालकानां प्रभुः कृष्ण एव । = ఆ గోపాలురకు ప్రభువు కృష్ణుడే.

एकः [illegible] । – ఒక బాలుడు పోవుచున్నాడు.

అభ్యాసము – 1

సంస్కృతములోనికి అనువదించండి—

1. [illegible] వైద్యుడు వీనికి చికిత్స చేయును.
2. వీరి (యొక్క) వస్త్రములు శుద్ధములుగా ఉన్నవి.
3. [illegible] వృక్షములందు పక్షు ఎక్కువగా ఉన్నవి
4. ఈ చెట్టునుండి పువ్వులు పడుచున్నవి.
5. వారిని ఎందుకు తిట్టుచున్నావు.
6. ఈ పిల్లవాడు ఇతర బాలురను తిట్టను
7. ఆ యిద్దరు మంచి శిష్యులు.

అభ్యాసము – [illegible]

సూచించిన శబ్దములకు సరియగు విభక్తి రూపములతో పూరించండి—

1. — पादाभ्यां वयं गच्छाम. [द्वि]
2. — ग्रामात् आगच्छति किम् ? [तद्]
3. — वृक्षात् पुष्पाणि पतन्ति [एतद्]
4. — पर्वते [illegible] तिष्ठति [illegible] [किम्]
5. — सततम् एव साधुः [अदस्]

అభ్యాసము - 3

జతపరచండి—

1. हरौ — पतन्ति
2. तव — वर्तन्ते
3. पुष्पाणि — पचतः
4. सः त्वं — गच्छामि
5. हरौ फलानि — वसति

—:•:—

పంద్రెండవ పాఠము

ఋకారము చివరగల శబ్దాలు రెండు వర్గాలుగా చూడవచ్చును.

1) धातृ = బ్రహ్మ,   नेतृ = నాయకుడు
2) पितृ = తండ్రి,   भ्रातृ = సోదరుడు

		ఏ.వ	బ.వ
1)	ప్ర.వి.	धाता	धातारः
	ద్వి.వి.	धातारम्	धातॄन्
2)		पिता	पितरः
		पितरम्	पितॄन्

ఐతే ద్వివచనాలలో కూడా మొదటి వర్గంలో కల దీర్ఘం రెండో వర్గంలో ఉండదు.

धातारौ — पितरौ

తృతీయ మొదలు సప్తమి వరకు రెండు వర్గాల పదాలు సమానంగానే ఉంటాయి.

ए.व (ఏ వ)	ब.व (బ వ)	
मात्रा	मातृभिः	तृ - वि తృ.వి
पित्रा	पितृभिः	
मात्रे	मातृभ्यः	च - वि.
पित्रे	पितृभ्यः	చ.వి
मातुः	मातृभ्यः	पं - वि
पितुः	पितृभ्यः	పం.వి
मातुः, पितुः	मातॄणाम्, पितॄणाम्	- ष - वि
मातरि	मातृषु	स - वि
पितरि	पितृषु	

ఋకారాంత శబ్దాలు సంబోధనలో ఇలా ఉంటాయి.

हे नेतः ! = ఓ నాయకా! हे धातः ! = ఓ బ్రహ్మా!

हे पित = ఓ నాన్నా

ఏక ద్వివచనాలలో मातरौ, पितरौ అని ప్రథమా ద్వితీయాలలో

తేడా ఉన్నా मातृभ्याम् | తృ,చ,పం,
पितृभ्याम् |

मात्रोः | (ష,స) అనుచోట్లతేడాఉండదు.
पित्रोः |

ఋకారాంత స్త్రీలింగ శబ్దాల్లో मातृ శబ్దం ముఖ్యమైనది. ద్వితీయా బహువచనంలో 'मातॄः' అను రూపంలో మార్పు తప్ప మిగిలిన శబ్దం అంతా 'पितृ' శబ్దం వలెనే ఉంటుంది.

పంద్రెండవ పాఠము

సూచన :—

పితృ శబ్దం ద్వివచనంలో ఉన్నపుడు సాధారణముగా అమ్మ, నాన్నలను ఇద్దరిని బోధిస్తుంది.

पितरौ = తల్లిదండ్రులు/ను
पित्रोः = తల్లిదండ్రులకు/అందు
पितृभ्याम् = తల్లిదండ్రులచే/కొరకు/వలన

ధాతురూపాలు :—

పూర్వ పాఠంలోని ధాతువులు ఉపసర్గలతో కలసి విలక్షణమైన అర్థాలను ఇవ్వటాన్ని గమనించండి

विराजते=ప్రకాశించుచున్నాడు	**अपहरति**=దొంగిలించుచున్నాడు
संहरति=చంపుచున్నాడు	**आनयति**=తెచ్చుచున్నాడు
आहरति=తెచ్చుచున్నాడు	**संस्मरति**=బాగుగా స్మరించుచున్నాడు
विहरति=విహరించుచున్నాడు	**उड्डयते**=పైకెగురుచున్నది
प्रहरति=కొట్టుచున్నాడు	**सञ्चलति**=బాగుగకదలుచున్నాడు
परिहरति=విడచుచున్నాడు	**विजयते**=జయించుచున్నాడు
उद्धरति=పైకి తీయుచున్నాడు, పీకుచున్నాడు	**पराजयते**=ఓడిపోవుచున్నాడు
	अपनयति=తొలగించుచున్నాడు

[*वि परा అను ఉపసర్గలతో కలిసినపుడు [illegible] ధాతువు ఆత్మనే పదియందే ఉండును.]

పదకోశము :—

आर्यः	पुं	పూజ్యుడు	**प्राज्ञः**	पुं	తెలిసినవాడు, పండితుడు
कर्ता	,,	చేయువాడు			

[illegible]	पुं	చెంబు/బిందె	वदनम्	न	నోరు
कार्यालयः	,,	కార్యాలయము (ఆఫీసు)	वर्षम्	न	వర్షము
			विधिः	पुं	బ్రహ్మ
घ्राणम्	न	ముక్కు	विधुः	पुं	చంద్రుడు/విష్ణువు
तक्रम्	न	మజ్జిగ			
तस्करः	पुं	దొంగవాడు	शालिः	पुं	వడ్లు
तैलम्	न	నూనె	सारथिः	पुं	సారథి బండి నడుపువాడు
प्ररोहः	पुं	మొలక	तण्डुलः	पुं	బియ్యము
पाणिः	,,	చేయి			

వాక్యనిర్మాణము :—

1. सः नेता = అతడు నాయకుడు
2. एते नेतारः = వీరు నాయకులు
3. नेतारं जनाः अभिवन्दन्ते = నాయకుని జనులు నమస్కరించుచున్నారు
4. ते नेतॄन् पश्यन्ति = వారు నాయకులను చూచుచున్నారు
5. पित्रा अहमपि गच्छामि = తండ్రితో నేనుకూడా వెళ్ళుచున్నాను
6. भ्रातृभिः वयं गच्छामः = సోదరులతో మేము వెళ్ళుచున్నాము
7. पितरं नमामि = తండ్రిని నమస్కరించుచున్నాను
8. नेतारं नमामि = నాయకుని నమస్కరించుచున్నాను
9. प्रातः भानुः विराजते । = ఉదయమున సూర్యుడు ప్రకాశించుచున్నాడు/చును

10. कृष्णः कंसं संहरति । = కృష్ణుడు కంసుని సంహరించు చున్నాడు

11. हरिणाः वने विहरन्ति = లేళ్ళు అడవియందు విహరించు చున్నవి

12. पिता मे दुःखं परिहरति । = తండ్రి నాయొక్క దుఃఖమును పోగొట్టుచున్నాడు

అభ్యాసము - 1

రిక్తస్థానములను పూరించండి—

1. — अवरोहति
2. अहं तरुं —
3. त्वं तरोः —
4. सः दण्डेन मम मस्तके —
5. इन्दु नयतम् —

అభ్యాసము - 2

సంస్కృతములోనికి మార్చండి—

1. సారథి రథమును తెచ్చుచున్నాడు.
2. బాలకుడు ఆ మొలకలను తొలగిస్తున్నాడు.
3. బాలుడు [illegible] మొలకలను పీకుచున్నాడు.
